జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ బుధవారం 10 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 130 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఇసుక డంపుల వేలం

నాగిరెడ్డిపేట్,జూన్9(ప్రజాజ్యోతి); నాగిరెడ్డిపేట్ మండలంలోని చీనూర్ గ్రామ శివారులోని మూడు ఇసుక డంపులను ఇటీవల రెవిన్యూ అధికారులు సీజ్ చేసిన విషయం విధితమే.అట్టి ఇసుక డంపులను మంగళవారం ఆర్ఐ అజయ్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు.ఈ వేలం పాటలో ఆరుగురు వ్యక్తులు పోటీపడగా వాడి గ్రామంలోని ఇసుక డంపును సాయిరాం రూ.6300 దక్కించుకున్నారు.చీనూర్ గ్రామంలోని 2 డంపులను బాసాడ గోపాల్ రూ.2500, బోయిని సాయిబాబా రూ.1500 దక్కించుకున్నట్లు ఆర్ఐ అజయ్ తెలిపారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా కామారెడ్డి న్యూబస్ స్టాండ్‌లో పోలీస్ కళాబృందం,




కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని కామారెడ్డి న్యూ బస్ స్టాండ్ వద్ద మంగళవారం పోలీస్ కళాబృందం మరియు కామారెడ్డి షీ టీమ్, బాన్సువాడ షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. అదేవిధంగా బాన్సువాడ సబ్-డివిజన్ షీ-టీమ్ ఆధ్వర్యంలో నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలోని నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మహిళల భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నివారణలో భాగంగా బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు లేదా ప్రభుత్వ సంస్థల ప్రతినిధుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డులు ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 లేదా 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని వివరించారు.

# మతు సంగంలో జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

గాంధారి, జూన్ 09(ప్రజాజ్యోతి) రైతులు తమ జొన్న పంటను మద్దతు ధరకు విక్రయించేందుకు వీలుగా గాంధారి మండలంలోని మతు సంగం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. గాంధారి సొసైటీ చైర్మన్ సాయికుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. జొన్నలకు క్వింటాకు రూ.3,699 మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా లాభపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వందన-బల్వంత్‌రావు, పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు ముకుంద్‌రావు, రాములు, గ్రామ పెద్దలు,రైతులు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌కు తరలిన మహిళా సంఘాల సభ్యులు

**గాంధారి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే రాష్ట్రస్థాయి సభకు మహిళా సంఘాల సభ్యులు పాల్గొనేందుకు గాంధారి మండలం నుంచి మహిళా సంఘాల సభ్యులు మంగళవారం పెద్ద సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయగా, మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు ఉత్సాహంగా హైదరాబాద్‌కు తరలివెళ్లారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనున్న బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు రాష్ట్రస్థాయి సభలో పాల్గొనేందుకు మహిళా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని ఏపీఎం ప్రసన్నకుమార్ తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధి, సాధికారతకు సంబంధించిన అంశాలపై సభలో చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపిక



సిరికొండ (ప్రజా జ్యోతి )జూన్ 9 సిరికొండ మండలం కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల బేస్ బాల్ జట్టు

# దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో పథకాలు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) జూన్. 9** ఇందల్వాయి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్యకు ఆర్టీసీ బస్సులు సీఎం చేతుల మీదుగా బస్సులు అందుకునేందుకు బయలుదేరిన మహిళలు ఇందల్వాయి టోల్ ప్లాజా నుండి జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ప్రభుత్వం కృషిఒక్కో బస్సు రూ . 36లక్షలు,నియోజకవర్గంలో 7 ఆర్టీసీ బస్సులు కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న బృహత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని 7 మండలాల మహిళా సమాఖ్యలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఆర్టీసీ బస్సులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్నారు. ఈ నేపథ్యంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలు 7 బస్సుల్లో హైదరాబాద్ కు బయలుదేరగా.. మంగళవారం ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు, వ్యాపారాలు విస్తరించేందుకు ఒక్కో బస్సు పై రూ.6 లక్షలు మహిళా సంఘాల కాంట్రిబ్యూషన్ రూ. 30లక్షల బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీలేని రుణాలతో నియోజకవర్గ పరిధిలో 7 బస్సులు జిల్లా మొత్తంగా 28 బస్సులను ఈరోజు సీఎం చేతుల మీదుగా




అందజేయడం జరుగుతుందన్నారు. అటు మహిళలకు వడ్డీలేని రుణాలు అందించడం .. మహిళలు తయారు చేసే వస్తువులకు మార్కెటింగ్ కల్పించడం కోసం హైదరాబాద్ శిల్పారామంలో ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇలా మహిళా సంక్షేమార్థం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్,బాగా రెడ్డి,ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు మోపాల్ సాయిరెడ్డికి, బాల్ రాజు, సర్పంచ్ ఫోరం మండలాల అధ్యక్షులు వాసు, జలందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్యాంసన్, ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎం ఎల్ బి కప్ (అండర్-11) ఇండియా పోటీలకు తొర్లికొండ జట్టు

## అభినందించిన గ్రామ సర్పంచ్ పద్మ నాగరాజు, మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జులై 9** ఏప్రిల్ 23 నుండి 26 వరకు ఆర్మూర్ మినీ స్టేడియం క్రీడా మైదానంలో జరిగిన ఎం ఎల్ బి తెలంగాణ రీజినల్ పోటీలలో తొర్లికొండ జట్టు పాల్గొని గ్రూప్-ఏలో ప్రథమ స్థానంలో నిలిచి, ఈ నెల 10 నుండి 14 వరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరగనున్న ఎం ఎల్ బి (మేజర్ లీగ్ బేస్‌బాల్) అండర్-11 ఇండియా కప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. గత పది రోజులుగా పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులు ఈరోజు బెంగళూరుకు బయలుదేరుతున్న సందర్భంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జక్రాన్‌పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, “చిన్న వయసులోనే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గొప్ప విషయం. క్రీడలు పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయి. తొర్లికొండ విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ శిక్షణలో ఎంతో పట్టుదలతో సాధన చేసి ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయం. బెంగళూరులో జరిగే ఇండియా కప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తామన్నారు, అనంతరం జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ పద్మ నాగరాజు మాట్లాడుతూ, “మన గ్రామానికి చెందిన చిన్నారులు జాతీయ స్థాయి క్రీడా వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం పొందడం ఎంతో ఆనందంగా ఉంది. క్రీడలు పిల్లలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని, ఆత్మవిశ్వాసాన్ని, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయి. తొర్లికొండ జట్టు బెంగళూరులో జరిగే ఇండియా కప్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి గ్రామానికి, మండలానికి, రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నాను. క్రీడల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తాము” అని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు.
ప్రత్యేకత ఏమిటంటే బెంగళూరులో జరుగుతున్న ఈ పోటీలలో దేశంలోని బెంగళూరు, ఢిల్లీ, పూణే, ముంబై తదితర నగరాల నుండి మొత్తం 12 జట్లు పాల్గొంటుండగా, వాటిలో 11 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన జట్లే కావడం విశేషం. నిజామాబాద్ జిల్లా నుండి ఎంపికైన రెండు జట్లలో తొర్లికొండ ప్రభుత్వ పాఠశాల జట్టు ఒకటిగా నిలవడం జిల్లా క్రీడా రంగానికి గర్వకారణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంగా జమున మనోహర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్, ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, డాక్టర్ నరసింహారావు, కృష్ణ, ఓఎస్ లలిత మరియు క్రీడాకారుల ఎం ఎల్ బి ఇండియన్ కప్ పోటీలకు ఎంపికైన తొర్లికొండ జట్టుతో ఎంఈఓ మూడేళ్ల శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ పద్మా నాగరాజ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ జట్టుకు హెడ్ కోచ్‌గా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, అసిస్టెంట్ కోచ్‌గా సీనియర్ క్రీడాకారుడు సాయికుమార్ వ్యవహరిస్తున్నారు.

# జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపిక

**సిరికొండ (ప్రజా జ్యోతి )జూన్ 9**

**సిరికొండ మండలం కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల బేస్ బాల్ జట్టు**



కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఈ నెల 11 నుండి 14 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ (మీదీ) కప్ ఇండియా --2026 పోటీలకు సత్యశోధక్ పాఠశాల (కార్డినల్స్) జట్టు ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. గత ఏప్రిల్ నెల 23 నుండి 26 వరకు ఆర్మూర్ క్రీడా మైదానం (మినీ స్టేడియం)లో నిర్వహించిన నిజామాబాద్ రీజినల్ ఉభయ రాష్ట్రాల మేజర్ లీగ్ బేస్‌బాల్ (మీదీ) కప్ ఇండియా అండర్--11 ఛాంపియన్‌షిప్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రూప్ బి విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకొని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన సత్యశోధక్ జట్టులో పాఠశాలకు చెందిన హర్షిత్, సతీష్, శివచరణ్, శ్రీరామ్, సాయి సృజన్, అభిరామ్, విశ్వక్ సేనా, విధ్వాన్, రిషివరుణ్ తేజ్, రిశ్విత్, పి. రిత్విక్, టి. రిత్విక్ లు సభ్యులుగా, పాఠశాల పి.ఈ.టి. ఉపాధ్యాయులు బాదావత్ సంతోష్, దండు అనిల్ లు కోచ్, మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు బెంగుళూరుకు వెళ్తున్న సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి వేదిక వరకు చేరుకోవడం గొప్ప విజయమని, విద్యార్థులు తమ క్రీడా ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తితో అత్యుత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించుటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి. ఈ. టీ లు అనిల్, సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏక్లాస్ పూర్ గ్రామంలో వివో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ.



**కోటగిరి, జూన్ 9, ప్రజా జ్యోతి.** కోటగిరి మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో వివో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో డ్వాక్రా సంఘ సభ్యులకు వివో బిల్డింగ్ను నిర్మాణం చేయడంఈరోజు ఎక్లాస్పూర్ గ్రామంలో వివో బిల్డింగ్ కి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్వంత్ రావు, ఎంపీడీవో విష్ణు,ఏఈపిఆర్ నవదీష్ గౌడ్, గ్రామ పెద్దలు, మహిళా సంఘ లీడర్లు, ఇతర గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్వంత్ రావు, ఎంపీడీవో విష్ణు, ఏఈపిఆర్ నవదీష్ గౌడ్, గ్రామ పెద్దలు, మహిళా సంఘ లీడర్లు, ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎస్సై సుమలత సేవలు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సర్పంచ్ కిషన్



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) జూన్. 9** ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మానపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలకృష్ణ గ్రామ సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై . సుమలతను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఎస్సై సుమలతకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగల్వాయి మాజీ చైర్మన్ గోపాల్ సొసైటీ చైర్మన్ సిహెచ్ గోవర్ధన్ రెడ్డి తిరుమనపల్లి ఉపసర్పంచ్ రవి గ్రామ పెద్దలు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సుమలతకు వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతి భద్రతల పర్యవేక్షణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు

# తొండకూర్‌లో మహిళా భవనం భూమిపూజ



**( ప్రజాజ్యోతి, నందిపేట్ )** డొంకేశ్వర్ మండలం తొండకూర్ గ్రామంలో మహిళల అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల నిర్వహణ కోసం నిర్మించనున్న మహిళా భవనం భూమిపూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సక్కా రెడ్డి భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మహిళల సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు మహిళా భవనం ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు.

# విజ్ఞాన్ ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సై కి పాత్రికేయులు సన్మానం

కోటగిరి, జూన్ 9, ప్రజా జ్యోతి.కోటగిరి మండల కేంద్రంలో బదిలీపై వచ్చిన ఎస్సై శ్రీనివాస్ కి విజ్ఞాన్ ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎన్ ,శ్రీనివాసరావు శాలువాతో మంగళవారం రోజు సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలంలో నేర నియంత్రలను శాంతి భద్రలు కాపాడుతామని ఆయన వివరించారు, అక్రమ రవాణా ఇసుక , అక్రమంగా మొరం రవాణా ను అడ్డుకుంటామని ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విజ్ఞాన్ ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు, వద్దే నర్సింలు, ప్రధాన కార్యదర్శి మూడో జీవన్ , పాత్రికేయులు సమీర్, తదితరులు పాల్గొన్నారు.



# ఇన్నిరోజులు కళ్ళుమూసుకున్నారా .?: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

రావుట్ల చెట్ల నరికివేత పై ఎమ్మెల్యే స్పందన

బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండి ..సొంతూరులో జరిగిన పట్టించుకోలేదు

అప్పుడు కళ్ల నోరు మూసుకున్నావా అని ధ్వజం

అటవీ భూముల రికవరీకి అధికారులతో చర్చించాము

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**నిజామాబాద్ రూలర్ ( ప్రజా జ్యోతి )**జూన్ 9 సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో అటవీ భూముల్లో చెట్ల నరికివేత, అటవీ భూముల కబ్జా వివాదం పై నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మంగళవారం స్పందించారు. గతంలో బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉండి సొంతూరులోనే ఇదంతా జరిగిన.. కళ్లు నోరు మూసుకున్నావా అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అటవీ భూములు కబ్జాకు గురైన మాజీ ఎమ్మెల్యే పట్టించుకోలేదని మండిపడ్డారు. రాజకీయానికి పోకుండా కబ్జాకు గురైన అటవీ భూమిని తిరిగి రికవరీ చేసేందుకు ఇదివరకే అటవీశాఖ అధికారులతో మాట్లాడినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అటవీ భూముల పరిరక్షణకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలో అటవీ భూముల పరిరక్షణకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇదివరకే అటవీ శాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందని స్పష్టం చేశారు. ఏది ఏమైనా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ.. ప్రజలు సైతం అటవీ భూముల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై సమగ్ర విచారణ చేపట్టాలి...


బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంజయ్ తలారే..

**.ప్రజా జ్యోతి బోధన్ జూన్ 09:** నిజామాబాద్ జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నిర్వహణపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సంజయ్ తలారే డిమాండ్ చేశారు.
మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఐఐటీ, జేఈఈ, నీట్ ఫౌండేషన్, ఒలింపియాడ్, ఇంటర్నేషనల్ స్కూల్ వంటి ఆకర్షణీయ పేర్లతో విద్యార్థుల అడ్మిషన్లు పెంచుకుంటూ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు భారీ ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రత్యేక కోచింగ్, ర్యాంకుల హామీలు, అంతర్జాతీయ స్థాయి విద్య పేరుతో తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నప్పటికీ, ఆయా సంస్థలకు అవసరమైన అనుమతులు, ప్రమాణాలు ఉన్నాయా అనే అంశంపై స్పష్టత లేదన్నారు. ప్రతిరోజూ పరీక్షలు, అదనపు కోచింగ్ల కారణంగా చిన్నారులపై మానసిక ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. అడ్మిషన్, ట్యూషన్, రవాణా, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పేరుతో భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేయడం వల్ల మధ్యతరగతి, బహుజన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, మౌలిక సదుపాయాలు, ఫీజుల నిర్మాణం, ప్రకటనలపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. అనుమతులు లేని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, విద్య ప్రతి చిన్నారి హక్కు అనే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందకుండా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




# వేగంగా సర్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు

**నిర్మల్ :** ఓటర్ల జాబితా ప్రక్షాళనకు కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా రెండు రోజుల క్రితం అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, నిజమైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో అర్హులైన ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓట్ల తొలగింపు ప్రక్రియలు చేపట్టనున్నారు. అన్ని సవరించిన తర్వాత కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)కు శ్రీకారం చుట్టింది. ప్రతి 25 ఏళ్లకు ఒకసారి ఎన్నికల సంఘం ఈ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని చేపడుతున్నది. గతేడాది నవంబర్ నుంచే ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను ప్రారంభించగా, ఇప్పటి వరకు 80 శాతం పూర్తయింది. అత్యధికంగా ముథోల్ నియోజకవర్గంలో 80.74శాతం పూర్తికాగా, నిర్మల్ నియోజకవర్గంలో 80.20శాతం, ఖానాపూర్ నియోజకవర్గంలో 78శాతం మ్యాపింగ్ పూర్తయింది. ప్రతి పోలింగ్ బూత్‌లో 1000-1200 మంది ఓటర్లు ఉండే విధంగా చూసి మ్యాపింగ్ చేస్తారు. ఈ మ్యాపింగ్ ప్రకారం ఆయా బూత్‌స్థాయి అధికారి ఇంటింటికీ వెళ్లి ఓటరు అర్హతలను పరిశీలించి నిర్ధారిస్తారు. 2002కు ముందు పుట్టిన ఓటరు నమోదుపై తండ్రి, కుటుంబ సభ్యులు, రక్త సంబంధీకుల ధ్రువీకరణలను పరిశీలిస్తారు. ఇందుకోసం 12 ధ్రువీకరణ పత్రాల్లో ఏదైనా ఒకటి చూపించాలి. అలాంటి రుజువులు చూపితేనే ఓటరు జాబితాలో ఓటరుగా కొనసాగుతారు. ఒకవేళ సరైన ధ్రువ పత్రాలు లేకుంటే నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి ఓటరు జాబితా నుంచి పేర్లను తొలగిస్తారు. అలాగే రెండు చోట్ల ఓట్లు ఉన్నవారిని, మరణించిన వారి పేర్లను తొలగించడానికి చర్యలు చేపట్టనున్నారు. ఈ నెల 15వ తేదీలోగా 100 శాతం మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత ఇంటింటికీ తిరిగి ఓటర్ల సమగ్ర విచారణ(సవరణ) కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఈ నెల 25 నుంచి వచ్చే నెల 24 వరకు నెల రోజులపాటు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కొనసాగనున్నది. కలెక్టర్‌తోపాటు అడిషనల్ కలెక్టర్, డీఆర్వోలు మ్యాపింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఈఆర్వో, ఏఈఆర్వోలకు అవసరమైన సూచనలు ఇస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు.




నియోజకవర్గ స్థాయిలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్వో)లు పర్యవేక్షిస్తుండగా, మండలాల్లో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఏఈఆర్వో)లు బాధ్యతలు పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత జూలై 31న ఓటర్ల జాబితా ముసాయిదా విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే, వాటిని కూడా సరిచేసి అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు.

### పార్టీల వారీగా ఏజెంట్ల నియామకం

ఓటర్ల జాబితాల్లో తప్పులు లేకుండా, పారదర్శకతతో రూపొందించేందుకు పోలింగ్ కేంద్రాల వారీగా ఏజెంట్లను నియమించుకునేందుకు ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలకు అనుమతించింది. నిర్మల్ జిల్లాలో మొత్తం 925 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 925 మంది బీఎల్‌వోలు మ్యాపింగ్‌లో పాల్గొన్నారు. అలాగే ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ఏజెంట్ వంతున ఆయా పార్టీలు తమ కార్యకర్తలను నియమించుకున్నాయి. వారి పరిధిలో ఓటరు మ్యాపింగ్, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అభ్యంతరాలు, ఓటర్ల తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించి తప్పులు, సూచనలు ఉంటే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు.

### కేటగిరీలవారీగా ఓటర్ల జాబితా

నిర్మల్ జిల్లాలో తాజా లెక్కల ప్రకారం మొత్తం 7,55,905 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 3,63,745 మంది, మహిళలు 3,92,110, ఇతరులు 50 మంది ఉన్నారు. నియోజకవర్గాలవారీగా చూస్తే ఖానాపూర్‌లో 2,30,338 మంది, నిర్మల్‌లో 2,64,314 మంది, ముథోల్‌లో 2,61,253 మంది చొప్పున ఉన్నారు.
ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ఓటర్ల జాబితాను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా విభజించి మ్యాపింగ్ నిర్వహిస్తున్నారు. ముందుగా 2025 ఓటరు జాబితాను 2026 జాబితాతో పోల్చుతున్నారు.
ఏ కేటగిరీలో 2002, 2025 ఓటరు జాబితాల్లో పేర్లు ఉన్న వారిని గుర్తిస్తున్నారు. బీ కేటగిరీలో 1987, జూలై ఒకటవ తేదీ కంటే ముందు జన్మించిన(38 సంవత్సరాల కిందట) వారిని గుర్తించి వివరాలు నమోదు చేస్తున్నారు. సీ కేటగిరీలో 1987 నుంచి 2001 మధ్య జన్మించిన వారిని గుర్తిస్తున్నారు. డీ కేటగిరీలో 18 నుంచి 21 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారి వివరాలు నమోదు చేస్తున్నారు.
ఇలా ఓటర్ల వివరాలన్నీ బీఎల్‌ఓలు మొబైల్ యాప్‌లో మ్యాపింగ్ చేస్తున్నారు.

## బచ్చు పురుషోత్తం గుప్త సేవ ఫౌండేషన్

విద్యార్థులకు సన్మానం



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 9** సిరికొండ మండలం లో తాళ్ల రామడుగు బచ్చు పురుషోత్తం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పురుషోత్తం గుప్త ఆధ్వర్యంలో పురుషోత్తం గుప్తా కళ్యాణ వేదికలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సి లో టాపర్లుగా నిలిచిన 15 జడ్పీహెచ్ స్కూల్లోని విద్యార్థులకు సన్మాన కార్యక్రమం మేమంటూ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఈ ఓ అశోక్ గుప్తా గారు సిరికొండ ఎస్సై రామకృష్ణ ఎంఈఓ రాములు నాయక్ గారుగారు ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మోటూరి మురళి అన్నగారు లాబీ శెట్టి శ్రీనివాస్ మహంకాళి విజయ్ సేవ ఫౌండేషన్ కోఆర్డినేటర్ బండారి నరేష్ రామడుగు సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ విద్యార్థుల తల్లి ంద్రులు టీచర్లు పాల్గొనడం జరిగింది అన్ని స్కూళ్ల ప్రిన్సిపల్స్ స్టూడెంట్ పేరెంట్స్ పాల్గొనడం జరిగింది

## జస్టిస్ బాలకృష్ణన్ బేటిలో పాల్గొన్న రమేష్ జాన్



ఢిల్లీలోని జాతీయ విచారణ కమిషన్ (చీఫ్అశీఖశ్రీ జశీఎఎఱంంఱశీఅ) చైర్మన్ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌తో బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం జరిపిన సమావేశంలో ఆర్మూర్ మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ జాన్ పాల్గొన్నారు. ?దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలనే ప్రధాన డిమాండ్‌పై ఈ సమావేశం జరిగింది. ?ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన ఒక నివేదికను కమిషన్ చైర్మన్‌కు బిఆర్ఎస్ ప్రతినిధులు. రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మరియు మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ రాజీవ్ సాగర్ లు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ జాన్ మాట్లాడుతూ... జస్టిస్ బాలకృష్ణన్ బేటిలో బి ఆర్ ఎస్ పార్టీ క్రైస్తవ సంక్షేమం కోసం నివేదిక ఇవ్వడం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఇదే విషయమై ఇతర రాజకీయ పార్టీల మౌనం వహించడంపై ధ్వజమెత్తారు. అలాగే క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత క్రైస్తవుల సంక్షేమం కోసం పాటుపడిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు బిషప్ విద్యాసాగర్, మోజెస్, సాలోమోన్, బిషప్ దుర్గం ప్రభాకర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అంజుమన్ ఇస్లామియా ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి: ఎంపీజే



**(నిజామాబాద్, ప్రజాజ్యోతి)** : నిజామాబాద్ పట్టణం లోని అంజుమన్ ఇస్లామియా ఆధీనంలోని ఆస్తులు, భవనాలను సమాజ సంక్షేమానికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు అధ్యక్షుడు డాక్టర్ సిరాజుద్దీన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. దాతలు పేదలు, అనాథలు, విద్యా, సంక్షేమ కార్యక్రమాల కోసం అందించిన కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ప్రస్తుతం అసలు లక్ష్యాలకు విరుద్ధంగా వినియోగించబడుతున్నాయని పేర్కొన్నారు. కొందరు అద్దెదారులు తక్కువ అద్దె చెల్లిస్తూ భవనాలను ఇతరులకు అధిక అద్దెలకు ఇచ్చి లాభాలు పొందుతున్నారని ఆరోపించారు.
అసలు అద్దెదారుల వివరాలను వెల్లడించి, ప్రస్తుత మార్కెట్ విలువకు అనుగుణంగా లీజ్ ఒప్పందాలను పునరుద్ధరించాలని కోరారు. ఖాళీ భూములను వ్యక్తులకు లీజుకు ఇవ్వకుండా ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, మదర్సాల ఏర్పాటుకు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే అధ్యక్షుడు హలీం ఖమర్, ఉపాధ్యక్షులు జిలాని, సజ్జాద్ అహ్మద్, ముసవ్విర్, సాజ్ , హలీం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతుర్తి వద్ద లారీ-బైక్ ఢీ.. యువకుడికి తీవ్ర గాయాలు

**ధర్మారం** : లారీ-బైక్ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన ఎల్లంకి అనిల్ (32) అని యువకుడు ద్విచక్ర వాహనంపై ఓ పని మీద ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి వచ్చాడు. పని ముగిసిన అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీ రోడ్డు నుంచి గ్రామపంచాయతీ వద్ద ఉన్న సమ్మక్క రోడ్డు మీదుగా వస్తున్న క్రమంలో పెద్దపల్లి -- ధర్మారం ఆర్ అండ్ బి రోడ్ ధర్మారం నుంచి పెద్దపల్లి వెళుతున్న లారీ అకస్మాత్తుగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో సదరు యువకుడు ద్విచక్ర వాహనంపై నుంచి పట్టడంతో అతని తలకు దెబ్బ తగలడంతో తీవ్రమైన రక్తస్రావం జరిగింది. దీంతో స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని 108 అంబులెన్స్ వాహనంలో చికిత్స కోసం పెద్దపల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## శ్రీ చక్రేశ్వర శివాలయంలో కొబ్బరి కాయలు, పూజా సామగ్రి విక్రయాల వేలం...



**ప్రజా జ్యోతి బోధన్, జూన్ 09:** బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో దేవస్థానానికి సంబంధించిన కొబ్బరి కాయలు, పూజా సామగ్రి విక్రయాల హక్కులను ఒక సంవత్సరం కాలపరిమితితో కిరాయి ఒప్పందం ద్వారా కేటాయించేందుకు జూన్ 12, 2026న ఉదయం 11 గంటలకు ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణ అధికారి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు 5,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యాపారులు, భక్తులు నిర్ణీత సమయానికి మందిర కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ వేలం ప్రక్రియను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నిక

గ్రామ అధ్యక్షుడిగా సున్నాల సాయిలు



**సదాశివనగర్, జూన్ 09(ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ధర్మారావుపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా సున్నాల సాయిలు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా నియమించేందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. ఆదేశానుసారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందరికి సమక్షంలో ముఖాముఖి నిర్వహించగా సున్నాల సాయిలు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి. మాజీ గ్రామ అధ్యక్షుడు సంజీవరెడ్డి. సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి. నవీన్ రావు. ఎండి గౌస్. నాగరాజు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు



**రామారెడ్డి జూన్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి–రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం సింధూర పూజలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ముగ్గురు చెల్లించుకున్నారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ ,నాగరాజు,భరత్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఏకరూప క్రీడా దుస్తులు వితరణ

**నాగిరెడ్డిపేట్,జూన్9(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని క్రీడాకారులకు మండల బీజేపీ నాయకురాలు కొండ మీరతాయి ఏకరూప క్రీడా దుస్తులను మంగళవారం వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాడ్వాయి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలో పాల్గొంటున్న గోపాల్ పేట్ క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపి క్రీడాకారులు కలిసి కట్టుగా ఆడి, ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించాలని ఆకాంక్షంచారు. భవిష్యత్తులో క్రీడాకారులకు మరిన్ని సహాయ సహకారాలు అందివ్వడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు, నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ రెసిడెన్షియల్ బాలిక పాఠశాల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 9** బాల్కొండ మండలం కేంద్రంలో మంగళవారం మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల జూనియర్ కళాశాలలో ఆర్ ఎల్ సి బషీర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మైనార్టీ రెసిడెన్షియల్ బాలిక పాఠశాల జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని బాల్కొండ నియోజకవర్గంలోని మైనార్టీ విద్యార్థులు ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బుక్స్ దుస్తులు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు, ఈ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థి 1000 మార్కుల గాను993 మార్కులు సాధించడం జరిగిందని ప్రతి విద్యా సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధిస్తున్నారని అన్నారు.ముఖ్యంగా బాల్కొండ గ్రామ మైనార్టీ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పాఠశాలలో 80% మైనార్టీ విద్యార్థులు 20% ఇతర మైనార్టీ విద్యార్థులు పాఠశాలకు అడ్మిషన్లకు అర్హులు ఈ సమావేశంలో విజిలెన్స్ అధికారి హైమద్, మర్కస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మజారుద్దీన్, కార్యదర్శి మహమ్మద్ అక్బర్, సహాయ కార్యదర్శి మొహమ్మద్ ఆరిఫ్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ మహిళా సమైక్య సంఘం బస్సు ప్రారంభం



**సిరికొండ (ప్రజా జ్యోతి)జూన్ 9** ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా సిరికొండ మండలం మహిళా సమైక్య సంఘానికి మంజూరైన బస్సు ను మంగళవారం ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఏపీఎం సువర్ణ,ప్రారంభించారు ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అందులోనే భాగంగా ఈ బస్సుల మంజూరు కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సీసీలు సిఐలు అకౌంటెంట్ మహిళా సంఘాలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఎల్ఏ లకు అవగాహన...





**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 09 :** బోధనలో ఏర్పాటు చేసిన బూతు లెవెల్ ఏజెంట్ల శిక్షణ ఈరోజు లైన్స్ క్లబ్ లో నిర్వహించారు ప్రతి ఒక్కరి ఓటు హక్కు నమోదు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని బూత్ లెవెల్ ఏజెంట్లకు డీసీసీ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తరణ సవరణ నేపథ్యంలో ఓట్ల కూర్పులు, చేర్పులపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తరణ సవరణ విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లది కీలకపాత్ర అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడటంతోపాటు, జాబితాలో లోపాలు ఉంటే సరిదిద్దేలా సర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అర్హులందరూ జాబితాలో ఉండేలా దృష్టి పెట్టాలని తెలిపారు. నెల రోజుల పాటు సాగే ఈ ప్రక్రియలో కొత్త ఓట్ల చేరికలు, పాత ఓట్ల తొలగింపులను బీఎల్ఏలు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్హులైన వారి ఓట్లు తొలగించకుండా ఓటర్లు, అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, ఆదిత్య రెడ్డి, శశాంక్, గంగాశంకర్, పాషా, నాగేశ్వర్ రావు, దాము, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అసెంబ్లీ కో ఆర్డినేటర్లు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

## ప్రతి గుండెలో కేసీఆర్ ఉన్నాడు

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:** రాష్ట్రశీలో ప్రతీ గుండెలో మాజీ సీఎం కేసీఆర్ ఉన్నాడని, వచ్చేది ఖచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వమే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, జీవన్ రెడ్డి, హనుమంతు షిండే, జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ అన్నారు. డిచ్ పల్లిలో మంగళవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమశీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..పెద్ద సంఖ్యలో కార్యకర్తలు రావడం చుస్తే మళ్ళీ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్టు ఉందని, తెలంగాణ రాష్ట్ర కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి మన కేసీఆర్, తెలంగాణని బంగారు తెలంగాణ చేశాడన్నారు. వరి ధాన్యం కొనుగోలు చేయడానికి నెలల పాటు రోడ్లపై వడ్ల బస్తాలు పెట్టుకొని రైతులకు ఇబ్బంది పెట్టిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. యూరియా సంచులు తీసుకు వెళ్ళాలి అంటే యాప్ లో మొదట గా బుక్ చేసుకోవాలి, తర్వాత యూరియా కోసం లైన్ లో క్యూ కట్టాలి., దేశం మొత్తం ఈ యాప్ గురించి గొప్పగా చెపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళు డబ్బా కొట్టుకుంటున్నారని, కానీ ఇక్కడ చూస్తే రైతులు ఫోన్లు పట్టుకొని యాప్ తో సతమతం అవుతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చి, మన కేసీఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు, మహిళకు పింఛన్లు, కళ్యాణాలక్ష్మి షాధి ముబారక్ లాంటి పథకాలు తీసుకు వచ్చారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రెండు పిలర్లు కూలిపోతే దాని రిపైర్ చేయించకుండా ఒక దాని పట్టుకోని రచ్చరచ్చ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత అని ఎద్దేవా చేశారు. ప్రజల అందరి మనసులో ఎన్నికలు ఎపుడు వచ్చిన, మళ్ళీ కేసీఆర్ ని గెలిపించు కోవాలని ఆరాట పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ ఇద్దరు దోడుదొంగలే అని విమర్శించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రుద్రూర్,జూన్ 9(ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన అలిమా బేగం అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు.ఆమె దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.24 వేల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.మంగళవారం గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ షేక్ నిస్సార్ చేతుల మీదుగా అలిమా బేగంకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు అండగా నిలుస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. వైద్య సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్ల నరేష్,నజిర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ మండల కేంద్రంలో ాX= అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షుడు దినేష్ కులచారి



**సిరికొండ ( ప్రజా జ్యోతి )**జూన్ 9 సిరికొండ మండల కేంద్రంలో దాస్ ఫంక్షన్ హాల్ నందు భారతీయ జనతా పార్టీ సిరికొండ మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీ దినేష్ కులాచారి పటేల్ గారు హాజరై దిశా నిర్దేశం చేయడం జరిగింది, ముఖ్యంగా ా × = పైన అవగాహన కల్పించడం జరిగింది. పార్టీ శ్రేణులకు ప్రజా సమస్యల పై పోరాడాలని పిలుపు నివ్వండి జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నక్కరాజేశ్వర్, మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు రాజేందర్ ,బాబురావు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, గంగారెడ్డి, మధు,ప్రభాకర్, శ్రీనివాస్, తుంపల్లి సర్పంచ్ రాజేందర్, రాజు,గంగారం,ధర్మపురి, గోవింద్,లింబాద్రి,సతీష్,భాస్కర్,రాజేశ్వర్,కళ్యాణ్, రవి,రూపేష్, బిట్టు,బన్నీ, రాజు,దాస్,సుమన్, మోహన్ ,అజయ్,మారుతి, సాయికుమార్ ,శ్రీనివాస్, రఘు,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన కలెక్టర్

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**రామారెడ్డి జూన్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం, ప్రతి చిన్నారికి విద్యను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఎస్సీ కాలనీ లో నిర్వహించిన బడి బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఇంటింటి ప్రచారం ద్వారా పాఠశాల వయస్సు కలిగిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన చిన్నారులకు ప్రీ-ప్రైమరీ తరగతుల్లో, అలాగే ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అడ్మిషన్లు నమోదు చేయడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న విద్యార్థులను కూడా గుర్తించి నమోదు చేపట్టడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశమై ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. పాఠశాల వయస్సు కలిగిన ప్రతి చిన్నారి తప్పనిసరిగా పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

విద్యే సమాజాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం, త్వరలో ప్రారంభం కానున్న అల్పాహార పథకం, డిజిటల్ విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, తశీల్దార్ ఉమ లత, ఎంఈఓ ఆనంద్ రావు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పూరి గుడిసె లేని జిల్లాగా గుర్తించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్





**రామారెడ్డి జూన్ 09(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ పర్యవేక్షించడం జరిగింది. పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి. అని అన్నారు.

**పూరి గుడిసె లేని జిల్లాగా తీర్చిదిద్దాలి..!**

జిల్లాలో ఒక్క పూరిగుడిసె కూడా లేకుండా "పూరిగుడిసెలు లేని జిల్లాగా" కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. వడ్డెర కాలనీ సందర్శించి పూరి గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కుటుంబాల పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, గృహ సౌకర్యం లేని అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పూరి గుడిసెలో ఉన్నవారిని గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని, పేమెంట్ సమస్యలు తలెత్తితే ఏపీఎం ద్వారా రుణాలు మంజూరు చేయాలని అన్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా గ్రామస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం పొందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పనులు వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, తాసిల్దార్ ఉమలత, సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఎంఈఓ ఆనంద్ రావు, గ్రామ పాలకవర్గం సభ్యులు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాఘవపూర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామసభ

**99 రోజుల కార్యాచరణతో గ్రామాభివృద్ధికి కొత్త దిశ**

**ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**గ్రామస్థుల సూచనలతో అభివృద్ధి ప్రణాళికకు రూపకల్పన**

**స్పెషల్ ఆఫీసర్ ఏం పి డి ఓ హేబ్సిబ రాణి**

**సర్పంచ్ ఎడ్ల వీనిల**



**కామారెడ్డి రూరల్, జూన్ 9 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు లక్ష్యంగా చేపట్టిన "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో మంగళ వారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, ఆయా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడమే కాకుండా, గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతోందని అధికారులు తెలిపారు. గ్రామసభకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై తమ సమస్యలు, అవసరాలు, అభివృద్ధి సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని తాగునీటి సమస్యలు, పారిశుధ్య నిర్వహణ, అంతర్గత రహదారుల అభివృద్ధి, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, ఉపాధి హామీ పనులు, వ్యవసాయ సంబంధిత అంశాలు, పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన వంటి పలు అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. గ్రామ ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పారదర్శక పాలన అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని వివరించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రజలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలో ప్రస్తుతం అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, దివ్యాంగులు మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి వివరించి, అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా వివరించగా, అధికారులు వాటిని నమోదు చేసి సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుని గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. గ్రామ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు, తాగునీటి వసతుల మెరుగుదల, విద్యా మరియు వైద్య సేవల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సహకారంతో రాఘవపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఉప సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అధికారులు కూడా గ్రామ ప్రజల సమస్యలను ఓర్పుగా విని తగిన సూచనలు అందించడం అభినందనీయమన్నారు.

ఎంపీడీవో హేబ్సిబ రాణి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుని కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవిలత, జీపీఓ రవి, లైన్ ఇన్‌స్పెక్టర్ నర్సింలు, కానిస్టేబుల్ భూపతి, ఏఈఓ తేజస్విని, ఏఎన్‌ఎం రాజమణి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్థాయి సిబ్బంది, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు తీర్మానాలను గ్రామసభ ఆమోదించింది. ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సభలో పాల్గొన్న వారు సంకల్పం వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

ఏవో భాను శ్రీ

ఏఈఓ ఎం.రాకేష్



**రామారెడ్డి జూన్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన 'రైతు నేస్తం' 94వ ఎపిసోడ్ కార్యక్రమం ?వ్యవసాయ శాఖ, ఈజెటిఏయు, మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో 'రైతు నేస్తం' కార్యక్రమం 94వ ఎపిసోడ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి రామారెడ్డి రైతు వేదిక నుండి రైతులు, అధికారులు మరియు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ?ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, పంట వైవిధ్యం మరియు పర్యావరణ పరిరక్షణ పై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. వీడియోలతో పాటు, పర్యావరణ పరిరక్షణలో భాగమైన పంట వ్యర్థాల దహనం నివారణ పై అవగాహన వీడియోలను ప్రదర్శించారు. ?పంట వైవిధ్యం - ప్రణాళికలు రాజేంద్రనగర్ సమగ్ర వ్యవసాయ విభాగం ప్రధాన శాస్త్రవేత్త అగ్రోనమి డా. ఎం. లతీఫ్ ఖాన్ పంట వైవిధ్యం యొక్క ప్రాముఖ్యత (ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలు - 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అనే అంశం పై రైతులకు దిశా నిర్దేశం చేశారు. ?అదేవిధంగా అభివృద్ధి చెందిన రైతులతో నిర్వహించిన ప్రత్యక్ష ముఖాముఖి కార్యక్రమం రైతులకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. ప్రగతిశీల రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. ?కార్యక్రమం ముగింపులో శాస్త్రవేత్తలతో పరస్పర చర్చలు జరిపి, రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ వారి నుండి విలువైన ఫీడ్‌బ్యాక్‌ను సేకరించారు. ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి భానుశ్రీ, రామారెడ్డి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మినుకుల రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకు తరలిన స్వయం సహాయక సంఘాల సభ్యులు



**నాగిరెడ్డిపేట్, జూన్9(ప్రజాజ్యోతి);** హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు నాగిరెడ్డిపేట్ మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు మంగళవారం ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. మండలానికి చెందిన 45 మంది మహిళా ప్రతినిధుల బృందం సభకు హాజరుకానుంది. మహిళా సమాఖ్యకు మంజూరైన ఆర్టీసీ బస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వీరు పొందనున్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల అధ్యక్షురాలు బెస్త శాంత, సంఘ సభ్యులు, ఏపీఎం రాంనారాయణ గౌడ్, సీసీ రమేష్, అకౌంటెంట్ రాజు తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత.. ఇద్దరు నిందితుల అరెస్ట్!



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 09. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి. హన్మంతరావు ఆదేశాల మేరకు, మంగళవారం కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. సంబల్పూర్ నుండి నాందేడ్ వెళ్లే 'నాగవలి ఎక్స్‌ప్రెస్' (ట్రైన్ నంబర్: 20809) లో తనిఖీలు చేస్తుండగా.. ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు పట్టుబడ్డారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 10 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. నిందితులు మహారాష్ట్రలోని జాల్నా జిల్లాకు చెందిన సునీల్ మరియు ప్రవీణ్. రవాణా మార్గం: నిందితులు ఒడిశాలోని రాయగడలో ఈ ఎండు గంజాయిని కొనుగోలు చేసి, మహారాష్ట్రకు తరలిస్తుండగా పట్టుబడినట్లు కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సిహెచ్. సంపత్ కృష్ణ తెలిపారు. నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విజయవంతమైన తనిఖీలలో ఎక్సైజ్ సీఐ సిహెచ్. సంపత్ కృష్ణ, ఎస్ఐ ఎం. విక్రమ్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు జాన్, బలవంతరావు, ఫరూఖ్ మరియు సిబ్బంది రాజు, పవన్ రెడ్డి, బాబు, శరత్, వందన తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విజయవంతం

**దోమకొండ సబ్ డివిజన్ పరిధి నుంచి భారీగా తరలివచ్చిన వినియోగదారులు**

**5 ఫిర్యాదుల నమోదు -- 12 సమస్యలకు తక్షణ పరిష్కారం**



**కామారెడ్డి రూరల్, జూన్ 9 (ప్రజా జ్యోతి):** విద్యుత్ వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు నిర్వహించిన "విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం మంగళవారం జరిగింది. దోమకొండ సబ్ డివిజన్ పరిధిలోని బిబిపేట, దోమకొండ, బిక్నూర్ నార్త్, బిక్నూర్ సౌత్, రాజంపేట మండలాలకు చెందిన వినియోగదారులు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు, బిల్లింగ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ మరమ్మతులు తదితర అంశాలపై వినియోగదారులు తమ వినతులను సమర్పించారు. కార్యక్రమంలో మొత్తం 5 ఫిర్యాదులు నమోదు కాగా, 12 సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించడం జరిగింది. మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చవాన్ జయవంతరావు (చైర్‌పర్సన్ ఓ టెక్నికల్ మెంబర్), శ్రీ షేర్ల సత్యనారాయణ (ఫైనాన్స్ మెంబర్), రాజాగౌడ్ (ఫోర్త్ మెంబర్) హాజరై వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడం విద్యుత్ శాఖ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాలియ నాయక్ (ఎస్ఈ, కామారెడ్డి), రాజశేఖర్ (ఎస్ఏఓ, కామారెడ్డి), నందకుమార్ (డీఈ, కామారెడ్డి), సుదర్శన్ రెడ్డి (ఏడీఈ), ఏఏఓ, ఏఈలు నాందేవ్, బాలాజీ, సంకీర్త్, విజయభాస్కర్, సబ్ ఇంజనీర్లు, అకౌంట్స్ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే ఈ వేదిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నందివాడలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**కాంగ్రెస్ ప్రభుత్వమే పేదల అండ -- నాయకులు**

**లబ్ధిదారునికి రూ.46,500 ఆర్థిక సహాయం అందజేత**

**కామారెడ్డి రూరల్, జూన్ 9 ప్రజా జ్యోతి:** తాడ్వాయి మండలం నంది వాడ గ్రామంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కీలక పాత్ర పోషిస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు, అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఊరటనిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి మండలం నందివాడ గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పిలుపు మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన లోకపు సావిత్రి భర్త సంజప్పకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.46,500 చెక్కును నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు సంజప్ప మాట్లాడుతూ, కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన సహాయం తమకు ఎంతో ఉపయోగపడిందన్నారు. తమ సమస్యను గుర్తించి సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జంగం మమత, నందివాడ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కనగల



బాలసాయిలు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి శోభ, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నాయకులు లబ్ధిదారునికి చెక్కును అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందిస్తూ, పేదల పక్షాన నిలుస్తున్న ప్రభుత్వానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. నందివాడ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసాన్ని పెంచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా కామారెడ్డి న్యూబస్ స్టాండ్‌లో పోలీస్ కళాబృందం,

**షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**







**కామారెడ్డి ప్రతినిధి జూన్ 09. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని కామారెడ్డి న్యూ బస్ స్టాండ్ వద్ద మంగళవారం పోలీస్ కళాబృందం మరియు కామారెడ్డి షీ టీమ్, బాన్సువాడ షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. అదేవిధంగా బాన్సువాడ సబ్-డివిజన్ షీ-టీమ్ ఆధ్వర్యంలో నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలోని నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మహిళల భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.
సైబర్ నేరాల నివారణలో భాగంగా బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు లేదా ప్రభుత్వ సంస్థల ప్రతినిధుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డులు ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 లేదా 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనదారులు సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
పోలీస్ కళాబృందం ఇన్‌ఛార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి మరియు వారి బృందం పాటలు, నాటికలు, సందేశాల రూపంలో సైబర్ భద్రత, సామాజిక బాధ్యతలు, మహిళల రక్షణ మరియు రోడ్డు భద్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్, షీ టీమ్ మహిళా పోలీస్ కానిస్టేబుల్ సౌజన్య, పోలీస్ కళాబృంద సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల్లో బడిబాట కార్యక్రమం



**నాగిరెడ్డిపేట్,జూన్9(ప్రజాజ్యోతి);** మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.
ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మన్నే వెంకటి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికాహారం, ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు మెరుగైన విద్యా బోధన వంటి వసతులను ఉంటాయని, గ్రామంలోఉన్న డ్రాప్ ఔట్ విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని గ్రామస్థులకు సూచించారు.
అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలాజ, పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

డీఎంహెచ్ఓ డా.వెంకట్



**రామారెడ్డి జూన్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి జి. వెంకట్ రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ల్యాబొరేటరీ, ఫార్మసీ మరియు ఔషధ నిల్వ గదులను పరిశీలించారు. ఆరోగ్య శాఖకు సంబంధించిన అన్ని ముఖ్యమైన సూచికలు (పారామీటర్లు) పై సమీక్ష నిర్వహించి, వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం భవనం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలపై మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. ఎం. సురేష్, హెల్త్ ఎడ్యుకేటర్ సంజు జార్జ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో విషాదం... కానిస్టేబుల్ రఘు మృతి



**గాంధారి, జూన్ 9 (ప్రజాజ్యోతి)** గాంధారి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రఘు (44) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఈ ఘటన పోలీసు శాఖలో విషాదాన్ని నింపింది.సమాచారం మేరకు.. గత రెండేళ్లుగా గాంధారి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రఘు సోమవారం రాత్రి విధులు నిర్వహించారు. మంగళవారం ఉదయం డ్యూటీ ముగించుకుని తన స్వగ్రామమైన బాన్సువాడ కు వెళ్లారు. ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికే ఛాతిలో తీవ్ర నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు సౌమ్య స్వభావంతో రఘు అందరి మన్ననలు పొందారని సహచరులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రఘు మృతిపై జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడిషనల్ ఎస్పీ, ఎల్లారెడ్డి డీఎస్పీ, సదాశివనగర్ సీఐ, గాంధారి ఎస్సైలు మహేందర్, ఆంజనేయులు తదితరులు సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

--జాజాల సురేందర్



**సదాశివనగర్, జూన్ 09 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలో బారాస ఉద్యమకారుడు శ్రీనివాస్ రెడ్డి,గంగారెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాలను ఎల్లారెడ్డి అసెంబ్లీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్. మంగళవారం పరామర్శించారు. అదేవిధంగా పద్మాజీ వాడి మాజీ ఎంపీటీసీ సుజాత-బాపిరెడ్డి మేనత్త ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని కూడా పరమర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంటా ఉమ్మడి సదాశివనగర్ మండలం మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు. శ్రీనివాస్ నాయక్. మండల మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి. నాగగౌడ్. బారాస నాయకులు నరసాపురం లింగం. గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి. సీనియర్ నాయకులు ప్రభాకర్. విట్టల్. మల్లుపేట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్. బి ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం వస్తే సమాజాన్ని అణిచివేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్..

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**ఫెర్టిలైజర్ :** మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు ఈ సమాజాన్ని అణిచివేస్తూ తొక్కిపెడుతూ ఎవరు మాట్లాడితే వాళ్లను జైలుపాలు చేస్తూ రాజ్యమేలుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకుడు, కమాన్‌పూర్ మార్కెట్ కమటి మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్ట్ చేయడంతో రామగుండం సీపీ కార్యాలయం చేరుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నారని, ప్రతీ రోజు ఏదో ఒక విధ్వంసంతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో బండి రాజు అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో అక్రమంగా పూదరి సత్యనారాయణగౌడ్‌ను అరెస్ట్ చేశారని, పూదరి అరెస్ట్ చెల్లదని ఇప్పటికే ఒకసారి జడ్జి చెప్పారని, ఈసారి కూడా జడ్జి పూదరి అరెస్ట్ చెల్లదని వెనక్కి పంపించారని, రామగుండం పోలీసులకు ఖాకీ దుస్తులు వేసుకునే నైతిక హక్కు లేదని, ఇప్పుడు పోలీసులు తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. హైదరాబాద్ వార్తలు

ఈనాడు మంథనిలో దుద్దిళ్ల శ్రీధర్ రాజ్యంగం, పోలీసుల రాజ్యం నడస్తుందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడుస్తలేదన్నారు. రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనికి వచ్చి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్టుకునే కర్ణాటక ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిండని, మంథనిలో రాజ్యాంగాన్ని వంచించి అవమానపర్చి చేతులో పట్టకున్నందుకు సిగ్గు పడాలన్నారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్, ఆయన జోకర్ తమ్ముడు కలిసి తనపై రౌడీషీట్ పెట్టించాడని, అయినా తాము వాళ్లను, వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన పోలీసులను వదిలిపెట్టామని అన్నారు. కానీ పూదరి సత్యనారాయణను రాత్రి రెండు గంటలకు పట్టుకు వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్, ఆయన తమ్ముడు హైదరాబాద్‌లో ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని, వాళ్లకు వత్తాసు పలుకుతున్న పోలీసులను వదిలిపెట్టమని హెచ్చరించారు. దుద్దిళ్ల రాజ్యాంగం ఎక్కువ రోజులు నడువదని, ఇంకా రెండున్నర ఏండ్లు మాత్రమేనని, ఆ తర్వాత ఇదే రోడ్డు మీద మీ భార్య, తల్లి కూడా ఇక్కడ ఏడ్చే రోజులను తీసుకువస్తమని హెచ్చరించారు. గౌడ్స్, కాపు వర్గాల్లో మా వాళ్లలో వాళ్లకే తగువులాటలు పెట్టించి హైదరాబాద్‌లో దుద్దిళ్ల శ్రీధర్ మంట కాగుతున్నాడని ఆరోపించారు.

రామగుండం పోలీసులను ఇప్పటికే హెచ్చరించినా మార్పు రావడం లేదని మండిపడ్డారు. ఇప్పటికే జైలుభరో కార్యక్రమం పెడుతామని చెప్పామని, జైలుభరో పెడితే మమ్మల్ని జైల్లో పెట్టడానికి మీ జైల్లు సరిపోవని ఆయన అన్నారు. ఐపీఎస్ అధికారి అంటే రాజ్యాంగాన్ని రక్షించే విధంగా పని చేయాలని, కానీ ఇక్కడ ఐపీఎస్ అధికారి ఉన్నా రాజ్యాంగం అవమానపడుతుందంటే మీ యూనీఫాంకే అవమానం అని గమనించాలని, పూదరి సత్యనారాయణ అరెస్ట్ చెల్లదరి రెండోసారి కోర్టు జడ్జి వెనక్కి పంపించారని ఆయన గుర్తు చేశారు. ఆత్మహత్య చేసుకున్న బండి రాజు తమ్ముడు ఇచ్చిన స్టేట్ మెంట్, బాధిత కుటుంబానికి రూ.25లక్షలు ఇస్తమని రాజు మృతికి కారకుడైన వ్యక్తి బాండ్ పేపర్ రాసి ఇచ్చారని ఆయన వివరించారు. అయితే రాజు ఆత్మహత్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడే కారకుడు కావడంతో బాధిత కుటుంబానికి ఇచ్చే రూ.25లక్షలు ఇవ్వకుండా మోసం చేయడానికి, సదరు వ్యక్తిని కాపాడటానికి, దుద్దిళ్ల శ్రీధర్ కు వత్తాసు పలుకడానికి రాత్రికి రాత్రే పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేశారని, ఏ-1ను వదిలిపెట్టి పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఇంత దౌర్భాగ్యమా అని ప్రశ్నించారు. ఆనాడు ఇక్కడ పని చేసిన ఎస్ఐలు, సీఐలను జైలుకు పంపడానికి దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తే తాను కాపాడినా వాళ్లకు ఆ విశ్వాసం కూడా లేకుండా పోయిందని వాపోయారు. ఈ విషయంలో మంథని సీఐ రాజు, ఏసీపీ రమేష్‌ను మిమ్మల్ని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. మరో రెండున్నర ఏండ్లలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, పదేండ్లు తాము అధికారంలో ఉన్నప్పుడు పోలీసులతో కలిసి గొప్పగా సేవలు అందించామని ఓపిక పడుతుంటే అరాచకాలు చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆనాడు ఇక్కడ పని చేసిన పోలీసులు నిష్పక్షపాతంగా పని చేశారని, గంజాయి కుట్రకు ఇక్కడ సీపీగా ఉన్న దుగ్గల్ సహకరించడని దుద్దిళ్ల శ్రీధర్ హైదరాబాద్ పోలీసుల ఆశ్రయించిన విషయం గుర్తించాలన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు పోలీసులను వాడుకుంటరని, రామగుండం సీపీ పరిధిలో పని చేసే వాళ్లతో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఇప్పటికే కాటారం, భూపాలపల్లి జిల్లా, రామగుండం సీపీ పరిధిలోని పోలీసులు తమ కార్యకర్తలను కేసులతో అణిచివేయలేరని, దుద్దిళ్ల శ్రీధరో తామో తేల్చుకుటామన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తనను తన భార్యను అంతం చేసే దాకా పోరాటం చేస్తూనే ఉంటమన్నారు. ఇప్పటికైనా పోలీసులు జాగ్రత్తగా ఉండాలని, రాజ్యాంగాన్ని అనుసరించి పని చేయాలని, ఖాకీ యూనీఫాం రక్షిస్తూ ప్రజలకు ఒక నమ్మకం కల్గించి గౌరవించేలా పని చేయాలని ఆయన హితవు పలికారు.

### బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే శంకరిగిరి మాన్యాలే...మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులకు శంకరగిరి మాన్యాలు తప్పవని, జీవితంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్, నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలు కన్నెర్ర జేస్తారని ఆయన అన్నారు. రామగుండం సీపీ పరిదిలోని సీఐలు, ఎస్సైలు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్నట్లు అర్థం అవుతోందని అన్నారు. ఆనాడు పూదరి సత్యనారాయణగౌడ్ పై పెట్టిన కేసును జడ్జి రిజెక్ట్ చేశారంటే పోలీసులు అవమానపడాలని ఆయన అన్నారు. శ్రీధర్‌బాబు, మక్కాన్ సింగ్ చెప్పారని పని చేస్తే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పని చేయాల్సి ఉంటుందని గమనించాన్నారు. రామగుండం సీపీ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయలని బోర్డులు పెట్టే పరిస్థితి తీసుకురావద్దని, ఇక్కడి పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేసేలా సీపీ ఆదేశాలు జారీ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నత్త నడకన భద్రాద్రి ‘కొత్త వారధి’ పనులు

**-- అప్రోచ్, సైడ్బర్మ్ పనుల్లో నాణ్యత లేమి**

**-- పనుల పరిశీలనలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

**-- గోదావరికి వరదొస్తే వారధి నిర్మాణ పనుల ఖర్చు వృథాయేనా?**

**-- నెల రోజులు కావస్తున్నా కొత్త వారధిపై జరగని రాకపోకలు**

**బూర్గంపహాడ్ :** పాత వంతెన శిథిలావస్థకు చేరడంతో పది కాలాల పాటు ఉండాలన్న లక్ష్యంతో సారపాక- భద్రాచలం మధ్యలో కోట్ల రూపాయలతో నిర్మించిన కొత్త వారధికి ఇటీవల అప్రోచ్ కుంగి ఊడిపోవడంతో రాకపోకలు నిలిపివేసిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులైనా ఈ అప్రోచ్ పనులతో పాటు సైడ్బర్మ్ పనులు నత్త నడకన సాగుతున్నాయని వాహనదారులు, భక్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం అన్ని అడ్డంకులను అధిగమించి వినియోగంలోకి వచ్చిన ఈ వంతెనకు ఇటీవల నెల రోజుల క్రితం అప్రోచ్ కుంగి రాత్రికి రాత్రే ఊడిపోవడంతో అధికారులు అప్రమత్తమై నూతన వంతెనపై రాకపోకలు నిలిపివేశారు. అయితే ఆనాటి నుంచి ఇప్పటివరకు ఆ పనులు ముమ్మరంగా చేపట్టకుండా నత్త నడకన సాగిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. చేస్తున్న మరమ్మతు పనుల్లో సైతం నాణ్యత పాటించడం లేదనే వాదనలూ భక్తులు, వాహనదారుల నుండి లేకపోలేదు. అప్రోచ్, సైడ్ బర్మ్ పనులకు వాడే మెటీరియల్ తో పాటు ఇతర సామగ్రిని నిబంధనలు పాటించకుండా నాణ్యత లేకుండా వాడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు వంతెన అప్రోచ్ పనులు జరుగుతుండడంతో కొత్త వారధి వైపు రాకపోకలు పూర్తిగా నిలిపివేసినప్పటికీ సరైన ప్రమాద సూచికలు రహదారిపై ఉంచకపోవడం, ఉంచినా రాత్రిళ్లు అవి అక్కడ లేకపోవడంతో భద్రాచలం వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలు నూతన వారధి ఉన్న వైపు వెళుతుండడం, ముందుకు వెళ్లాక మట్టి గుట్టలు కనిపించి ఆగి తిరిగి పక్క నుండి వెళ్తూ ప్రాణాలను రక్షించుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. తెలియని వాహనదారులు ఆటువైపు వెళితే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదు. రాత్రిళ్లు వాహనాలు అటువైపు వెళ్లకుండా ప్రమాద సూచికలు



పెట్టి పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

### కొరవడిన ఎన్‌హెచ్ అధికారుల పర్యవేక్షణ

భద్రాద్రి నూతన వంతెన అప్రోచ్ పనులు, సైడ్ బర్మ్ పనులను ఎన్హెచ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉండగా పనుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని పలువురు మండిపడుతున్నారు. పది కాలాల పాటు ఉండాల్సిన నూతన బ్రిడ్జి నిర్మాణ విషయంలో ఆది నుంచి సంబంధిత శాఖ అధికారులు ఇదే పద్ధతిని పాటిస్తున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. పనుల పర్యవేక్షణ చేయని, పాటించని విషయంలో సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సంబంధిత అధికారులపై ఆగ్రహం సైతం వ్యక్తం చేశారు. ఆ సంఘటన జరిగిన కొన్ని నెలలకే వంతెన అప్రోచ్ కుంగిపోవడం... నెలరోజులైనా పనులు ముందుకు సాగకపోవడంపై ఇటు వాహనదారులు, అటు రామయ్య దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.

### వరదస్తే నిధులు నీళ్లపాలేనా?

ప్రతి ఏడాది గోదావరి వరదలు జూన్, జూలై, ఆగస్టు నెలల్లో వస్తుంటాయి. భద్రాచలం-సారపాక నూతన వంతెన అప్రోచ్ కుంగిపోవడంతో నెల రోజులుగా మరమ్మతులు చేస్తున్నారు. అయితే పనులు నత్త నడకన సాగుతుండటంతో ఈ నెలాఖరు నుంచే వర్షాలు మొదలై ఎగువ ప్రాంతాల నుంచి గోదావరి వరదనీరు వచ్చి చేరితే అప్రోచ్ పనుల కోసం చేసిన లక్షల రూపాయల నిధులు నీళ్లపాలయ్యే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. వరదలొస్తాయని తెలిసినా ఎన్హెచ్ అధికారులు గుత్తేదారులతో ఈ మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టకుండా జాప్యం చేయడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా కొత్త వారధిపై వాహన రాకపోకలు జరగకపోయినా హైమాస్ లైట్లు వెలుగులు ఉంటున్నాయని... పాత వారధిపై కొన్ని లైట్లు వెలగడంలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కొత్త వారధిపై లైట్లు వెలగకుండా చూసి పాత వారధిపై మరమ్మతులకు గురైన లైట్లు బాగుచేయిస్తే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి అప్రోచ్ పనుల్లో నాణ్యత పాటించేలా గుత్తేదారులను పర్యవేక్షించాలని, సరైన మెటీరియల్ వాడేలా చూడాలని, త్వరలో నూతన వారధిపై రాకపోకలు సాగేలా చూడాలని వాహనదారులు, భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### కరాటే విద్యార్థినికి ఎమ్మెల్యే విజయరమణారావు అభినందన



**కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రుషిగాని వినూత్న నేపాల్ రాజధాని ఖాట్మండులో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో అండర్-12 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. అంతర్జాతీయ వేదికపై రాణించి దేశానికి, పెద్దపల్లి నియోజకవర్గానికి పేరు తెచ్చిన కరాటే విద్యార్థిని వినూత్నను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం కాల్వశ్రీరాంపూర్ లో ప్రత్యేకంగా అభినందించారు. వినూత్నను శాలువాతో సన్మానించి, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన వినూత్న, ఆమె తల్లిదండ్రులను మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు.

**కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు రూ.66,07,656ల విలువ గల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, ఎంపీడీవో దివ్య సుదర్శన్ రావు, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

### ‘ఈ 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి’



**ఇల్లెందు :** ఈనె ల 20వ తేదీన ఇల్లెందు కోర్టు పరిధిలో జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చెయ్యాలని జడ్జి స్వరూప కాటం కోరారు. మంగళవారం స్థానిక ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో సాయంత్రం ఇల్లెందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇల్లెందు కోర్టు పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్జి స్వరూప కాటం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ నెల 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరూ ఎస్.హెచ్.ఓ.లు బాధ్యతగా సహకరించి రాజీ పడదగిన కేసులను ఇరువర్గాలను సమన్వయ పరిచి, ఆయా స్టేషన్లలో కౌన్సిలింగ్ నిర్వహించి, పెద్ద మొత్తంలో కేసులు రాజీపడే విధంగా కృషి చేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ రామకృష్ణ, కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లు, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, యాష్ ట్యాంకర్.. ?ఇద్దరు డ్రైవర్లకు తీవ్రగాయాలు






**జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్ నుండి భద్రాచలం వెళ్తున్న భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట వైపు వెళ్తున్న యాష్ ట్యాంకర్ లారీ మాచినేనిపేట తండా సమీపంలోకి రాగానే అదుపుతప్పి ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదం ధాటికి రెండు వాహనాల ముందు భాగాలు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో బస్సులో ఉన్న 42 మంది ప్రయాణికులు ఎటువంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా బయటపడడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. హైదరాబాద్ వార్తలు కాగా ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇల్లెందుకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సాంబశివరావుతో పాటు, ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మాలపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కోటయ్యకు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్డుపై ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రమాదం జరిగిన తీరుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# నాని 'ది పారడైజ్' మళ్లీ వాయిదా? రవితేజ 'ఇరుముడి' కోసమేనా!

నాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ది పారడైజ్' మరోసారి వాయిదా పడే దిశగా కనిపిస్తోంది. మొదట మార్చి 26న విడుదల కావాల్సిన ఈ చిత్రం, ఆ తర్వాత ఆగస్టు 21కి వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఆ ఆగస్టు 21వ తేదీని మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న 'ఇరుముడి' సినిమా లాక్ చేసుకోవడంతో నాని సినిమా పోస్ట్‌పోన్ కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. సినిమాకు సంబంధించిన కొంత వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉండటమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సోషల్ మీడియాలో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం.. 'ది పారడైజ్' చిత్రం సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇది కేవలం ప్రచారం మాత్రమేనని, దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉందని ఇండస్ట్రీ టాక్. బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది పారడైజ్' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఎస్ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాయాదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుండగా, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నాడు.


# 'పెద్ది'కి మళ్లీ రిపేర్లు.. సెకండాఫ్‌లో కీలక మార్పులు, కొత్త వెర్షన్ సిద్ధం!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సినిమా కంటెంట్ విషయంలో వచ్చిన విమర్శలను మేకర్స్ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చిన నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని మరింత మెరుగుపరచే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు గురయ్యాయి. హీరోయిన్‌ను చూపించిన తీరు, కొన్ని షాట్లపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో దర్శకుడు బుచ్చిబాబు క్షమాపణలు చెబుతూ ఆ సన్నివేశాలను తొలగించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం థియేటర్లలో ఆ మార్పులతో కూడిన వెర్షన్ ప్రదర్శితమవుతోంది. అయితే తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది'లో మార్పులు అక్కడితో ఆగలేదని తెలుస్తోంది. ముఖ్యంగా సెకండాఫ్ నిడివి, కథనం వేగంపై ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఎడిటింగ్ మార్పులు చేయాలని చిత్రబృందం నిర్ణయించినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో సెకండాఫ్‌లో వచ్చే కొన్ని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌ను తగ్గించి, వాటి స్థానంలో రామ్ చరణ్ మరియు జగపతి బాబు పాత్రల మధ్య భావోద్వేగపూరిత సన్నివేశాలను జోడించే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. ఈ మార్పులతో కథ మరింత బలంగా, భావోద్వేగంగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నారట. అలాగే సినిమాలోని కొన్ని నెమ్మదిగా సాగిన భాగాలను కత్తిరించి, కథనాన్ని మరింత రేసీగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రేక్షకుల దృష్టిని నిలబెట్టేలా సెకండాఫ్‌ను మరింత గ్రిప్పింగ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ మార్పులు చేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎడిటింగ్ పనులు పూర్తయిన తర్వాత చిత్రానికి మళ్లీ సెన్సార్ అనుమతి తీసుకుని, కొత్త వెర్షన్‌ను థియేటర్లలో ప్రదర్శించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వీలైనంత త్వరగా, ముఖ్యంగా వచ్చే వీకెండ్‌కు ముందే ఈ అప్‌డేటెడ్ వెర్షన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, మిశ్రమ టాక్ వచ్చినప్పటికీ 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు నమోదు చేస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పుడు ఈ కొత్త మార్పులు సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తాయా? కలెక్షన్లపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'.. విడుదల తేదీ ఖరారు!






బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు 'లాహోర్ 1947' అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా 'బట్వారా 1947' గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

# వీడి అనుమానంలో మనం విడిపోయేలా ఉన్నాం'



యంగ్ హీరో రాగ్ మయూర్ నటించిన లేటెస్ట్ సైకాలాజికల్ కామెడీ ఎంటర్‌టైనర్ అనుమాన పక్షి. ఈ సినిమాకు విమల్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్తియాని, హిరాచంద్ దండ్ నిర్మించారు. ఈ చిత్రంలో మెరిన్ ఫిలిప్ హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా రిలీజైన టీజర్ చూస్తుంటే ప్రతి విషయానికి అనుమానపడే వ్యక్తిగా హీరో రాగ్ మయూర్ కనిపించారు. ప్రతిదాన్ని అనుమానించే హీరో పెళ్లి విషయంలో ఏం చేశారనే నేపథ్యంలోనే ఈ మూవీని తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఈ మూవీలో ప్రిన్స్, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, రాశి, ?అజయ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జూలై 10న థియేటర్లలో సందడి చేయనుంది.





## నాగ చైతన్య సూపర్ హిట్ థ్రిల్లర్ సిరీస్‌పై క్రేజీ బజ్ ..

### ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ జత కట్టిన క్రేజీ కాంబో

అక్కినేని యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఒకవైపు భారీ థ్రిల్లర్ మూవీ 'వృష కర్మ'లో నటిస్తూనే, మరోవైపు తన కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఓటీటీ సిరీస్ 'దూత' రెండో సీజన్ కోసం కూడా సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రారంభమైన 'దూత 2'పై రోజురోజుకు ఆసక్తికరమైన వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. దర్శకుడు విక్రమ్ కె కుమార్ తెరకెక్కించిన 'దూత' తొలి సీజన్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణను సొంతం చేసుకుంది. హారర్, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలయికతో రూపొందిన ఈ సిరీస్ ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా, నాగ చైతన్యకు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు రెండో సీజన్ మరింత భారీ స్థాయిలో తెరకెక్కనున్నట్లు సమాచారం. తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న వార్తల ప్రకారం, ప్రముఖ నటి భూమిక చావ్లా 'దూత 2'లో కీలక పాత్ర పోషించనున్నారట. ఈ విషయంపై అధికారిక ప్రకటన రానప్పటికీ, భూమిక పాత్ర కథలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, నాగ చైతన్య–భూమిక కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించనుంది. ఇప్పటికే 2018లో వచ్చిన 'సవ్యసాచి' చిత్రంలో నాగ చైతన్యతో కలిసి నటించిన భూమిక, ఇప్పుడు 'దూత 2'లో మరో ఆసక్తికరమైన పాత్రలో కనిపించబోతున్నారని టాక్. ఆమె పాత్ర కథనంలో కీలక మలుపులకు కారణమవుతుందని కూడా సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి సీజన్‌లో ప్రింట్ మీడియా, వార్తాపత్రికల నేపథ్యంలో సాగే భయానక మిస్టరీని దర్శకుడు విక్రమ్ కె కుమార్ అద్భుతంగా చూపించారు. జరగబోయే ఘటనలను ముందుగానే చెప్పే వార్తాపత్రికల కాన్సెప్ట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో సీజన్‌లో పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి దర్శకుడు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అత్యాధునిక టెక్నాలజీ, డిజిటల్ ప్రపంచం లేదా మరొక వినూత్నమైన అంశాన్ని కథలో భాగం చేయనున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే మేకర్స్ మాత్రం కథకు సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. ఇక ఈ సిరీస్ మరో ప్రత్యేకత ఏమిటంటే, నాగ చైతన్య కేవలం హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన కెరీర్‌లో నిర్మాతగా ప్రారంభించిన తొలి ప్రాజెక్ట్ 'దూత 2' కావడం విశేషం. దీంతో ఈ సిరీస్‌పై చైతన్య ప్రత్యేక శ్రద్ధ పెట్టుతున్నట్లు సమాచారం.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967